
కణితిలో జాతిపిత గాంధీజీకి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి


వడ్లపూడి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న కోమటి శ్రీనివాసరావు,రమాదేవి


మహాత్మా గాంధీ, శాస్త్రి చిత్ర పటాలకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా, జెడ్సీ శేషాద్రి


గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు మంత్రి రాజశేఖర్, పరదేశి తదితరులు

గాంధీజీ సేవలు అజరామరం

జాతిపిత మహాత్మా గాంధీ, భారతదేశ రెండో ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా వారి విగ్రహాలు, చిత్రపటాల వద్ద పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు బుధవారం నివాళులర్పించారు. దేశానికి వారు అందించిన సేవలు అజరామరమని, వారి ఆశయాల సాధనకు నేటి నాయకులు, యువత పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

గాజువాక: గాజువాక జోనల్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్ర పటాలవద్ద అంజలి ఘటించారు. స్వాతంత్ర్య సాధనలో గాంధీజీ పాత్రను కొనియాడారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ టీఆర్ఎస్ శేషాద్రి, జోనల్ సహాయ ప్రజారోగ్యాధికారి డాక్టర్ ఎస్.కిరణ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.ఆర్.ఎస్.అప్పారావు, కార్పొరేటర్లు బొడ్డు నర్సింహపాత్రుడు, గంధం శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

➡ గాజువాక జోనల్ కార్యాలయంలోని గాంధీ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మంత్రి రాజశేఖర్, మార్టుపూడి పరదేశి, పల్లా చినతల్లి, కటికల కల్పన, సంపంగి ఈశ్వరరావు, ములకలపల్లి వెంకటేష్, దేవుపల్లి సంపూర్ణం, మంత్రి శంకర నారాయణ, పిట్టా రెడ్డి, అండిబోయిన అప్పారావు, బొడ్డ గోవింద్, పల్లా పెంటారావు, కాకినాడ పెంటారావు, గొందేశి ప్రభాకరరెడ్డి, ధర్మపురి చక్రి, దరిగి రవి పాల్గొన్నారు.

➡ గాంధీ జయంతిని జన విజ్ఞాన వేదిక నాయకులు సుందరయ్య కాలనీలో నిర్వహించారు. గాంధీ చిత్ర పటానికి జేవీవీ గాజువాక కార్యదర్శి ఎం.సింహాచలం, జిల్లా అధ్యక్షుడు ఎస్‌వీకే పరశురామ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గాంధీజీ, శాస్త్రిలకు ఆత్మీయ నివాళి

అగనంపూడి: కాళింగ వీధి గాంధీ బొమ్మ కూడలిలో వైఎస్సార్‌సీపీ గాజువాక మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంత్యుత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రగడ శ్రీను, బొడ్డ సన్యాసిరావు, ఆడారి శ్రీను, మార్పు శేషు, చిత్రాడ రమణ, ప్రగడ గోవిందరాజులు పాల్గొన్నారు.

ఘనంగా బాపూజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి


87వ వార్డులో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతలపూడి

➡ కణితిలో గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు ప్రగడ వేణుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, ప్రగడ శ్రీను పాల్గొన్నారు.

➡ వడ్లపూడిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జాతిపిత గాంధీజీ, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమటి శ్రీనివాసరావు నివాళులర్పించారు.. కార్యక్రమంలో జెర్రిపోతుల ఈశ్వరరావు, కాండ్రేగుల రమణ, కోమటి రమాదేవి పాల్గొన్నారు.

➡ దువ్వాడలోని వీఎస్ఈజెడ్ ఆవరణలో గాంధీజీ విగ్రహానికి వీఎస్ఈజెడ్ డెవలప్‌మెంట్ కమిషనర్ ముప్పాల శ్రీనివాసరావు, డిప్యూటీ డీసీ రోషిణి అపరంజి కొరాతి ఘన నివాళులర్పించారు. తర్వాత హైమాస్ట్ దీపాలు ప్రారంభించారు.

➡ 85వ వార్డు అగనంపూడికి చెందిన వికాస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వృద్ధులు, దివ్యాంగులకు దుప్పట్లు, ఆహార పొట్లాలు అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కరణం జోగినాయుడు, బొండా ఈశ్వరరావు, బలిరెడ్డి సత్యనారాయణ తదితరలు పాల్గొన్నారు.

➡ 79వ వార్డు పాత అగనంపూడిలో మహాత్మాగాంధీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం కార్యకర్త పట్టా రామ అప్పారావు, సేవా సంఘం అధ్యక్షుడు చిత్తా రామారావు, కోసూరి తాతారావు పాల్గొన్నారు.



గాంధీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న జేవీవీ నాయకులు

పెదగంట్యాడ: మహాత్మా గాంధీ మార్గంలో నడవవాలని ఇంటక్ జాతీయ నాయకుడు మంత్రి రాజశేఖర్, 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు అన్నారు.నడుపూరు గాంధీపార్కులో పైడిమాంబ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు మంత్రి శంకరనారాయణ ఆధ్వర్యంలో వారు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కులుకూరి మంగరాజు, మునగపాక అచ్చెంనాయుడు, తాటికొండ కాశీ విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

➡ నడుపూరు గాంధీపార్కులో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొడ్డు కృష్ణారావు, కార్యదర్శి కులుకూరి శ్రీనివాసరావు , సభ్యులు కులుకూరి మంగరాజు, బెల్లాల నాగేశ్వరరావు గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించారు.

ఉక్కునగరం: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్టీల్‌ప్లాంట్ ఈడీ (వర్క్స్) బిల్డింగ్ వద్ద బాపూజీ విగ్రహానికి సీజీఎం (వర్క్స్) యు. శ్రీధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జీఎంలు గౌతమ్, వీరేశం, పి.ఎస్. రావు, ఎం.ఎస్.ఎన్. రాజు, ప్రశాంత్ బాబు, రాఘవేంద్రరావు, వర్క్స్ అడ్మినిస్ట్రేషన్ సీనియర్ మేనేజర్ టి. గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

భెల్‌లో..

అక్కిరెడ్డిపాలెం: మహాత్మా గాంధీ 155వ జయంతిని భెల్ (హెచ్‌పీవీపీ) గుర్తింపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి సంస్థ ఏజీఎం (ప్రొడక్షన్) హెచ్ఆర్ నిరాకర్ ముండా, సీనియర్ మేనేజర్ (హెచ్ఆర్) జి.చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుర్తింపు యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ గౌరవాధ్యక్షు కొల్లి దేముడు, అధ్యక్షుడు బొండా బాబూరావు, ప్రధానకార్యదర్శి సుభాకర్ సాహు పాల్గొన్నారు.

➡ 69వ వార్డు తుంగ్లాం భెల్ గేటు పక్కన చెరువు గట్టుపై గల మహాత్మా గాంధీ విగ్రహానికి వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

➡ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి నాతయ్యపాలెం, అక్కిరెడ్డిపాలెం ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవీ క్లబ్ ప్రతినిధులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.


గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి రాజశేఖర్ తదితరులు


స్టీల్‌ప్లాంట్‌లో మహాత్మునికి నివాళులర్పిస్తున్న సీజీఎం శ్రీధర్, అధికారులు


భెల్ గుర్తింపు కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు, గుర్తింపు యూనియన్ ప్రతినిధులు

పారిశుధ్య కార్మికులకు సన్మానం


కార్మికులను సత్కరించి సర్టిఫికెట్లు అందజేసిన మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి, కరణంరెడ్డి

గాజువాక: విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో విశేష సేవలందించిన గాజువాక పారిశుధ్య కార్మికులను బుధవారం మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు సన్మానించారు. అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగిరెడ్డి మాట్లాడుతూ సంక్లిష్టమైన పరిస్థితుల్లో ప్రజారోగ్య సిబ్బంది అందించిన సేవలు నిరుపమానమని కొనియాడారు. అనంతరం వారికి సేవా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు అయ్యల నాయుడు, భాస్కర్, స్థానిక నాయకులు పల్లా చినతల్లి, బాటా శ్రీనివాస్, అప్పలరాజు, గూటూరు శంకరరావు, నాగేశ్వరరావు, జగదీష్, దిలీప్, శైలజ, ఉషారాణి, శ్రీవల్లి పాల్గొన్నారు.

బాడీబిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడికి సత్కారం


కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి తదితరులు

పెదగంట్యాడ: ఇండియన్ బాడీ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన స్వామి రమేష్ కుమార్‌ను 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి అభినందించారు. దుర్గవానిపాలెంలోని సత్య హెల్త్ కేర్ జిమ్‌లో విశాఖ బాడీ బిల్డర్స్ ఫిట్‌నెస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.రాజారావు ఆధ్వర్యంలో బుధవారం రమేష్‌కుమార్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టి.శ్రీనివాసరావు, ఎంవీవీ సతీష్, పాల రమణ, నాగిరెడ్డి, శీకు రమణ పాల్గొన్నారు.

నూతన మద్యం పాలసీ మహిళలకు శాపం


స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మహిళా సమాఖ్య నాయకులు

ఉక్కునగరం: రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన మద్యం పాలసీ మహిళల పాలిట శాపంగా మారిందని ఏపీ మహిళా సమాఖ్య అనకాపల్లి జిల్లా ప్రధానకార్యదర్శి బూసి పరమేశ్వరి అన్నారు. మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం ఉక్కునగరం గాంధీ పార్కులో నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ 1994లో ఎన్టీ రామారావు సంపూర్ణ మద్య నిషేధంపై తొలి సంతకం చేసిన విషయాన్ని చంద్రబాబు గుర్తు తెచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం రేట్లు తగ్గించి మందు బాబులు మరింత ఎక్కువ తాగే విధంగా ప్రోత్సహించడం వల్ల పేదల సంసారాలు గుల్లవుతాయన్నారు. కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు ఎం. తులసి, కె. లక్ష్మి, కె. రమణమ్మ, సరస్వతి, మున్ని పాల్గొన్నారు.

మొక్కల పెంపకం అవశ్యం


మొక్కలు నాటే కార్యక్రమంలో భక్తులు

ఉక్కునగరం: స్థానిక సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛతా సే దివ్యతా తక్ (స్వచ్ఛత నుంచి దివ్యత్వం వరకు) కార్యక్రమం నిర్వహించారు. సత్యసాయి సేవా సంస్థలు చేపట్టిన కార్యక్రమలో భాగంగా ఉక్కునగరం హోంగార్డ్ హాస్టల్లో 150 మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచడం అవశ్యమన్నారు. కార్యక్రమంలో భక్తులతో పాటు సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

దువ్వాడ రైల్వేస్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

అగనంపూడి: దువ్వాడ రైల్వేస్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. దువ్వాడ జీఆర్పీ ఎస్ఐ శాంతారామ్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అనకాపల్లి నుంచి విశాఖ వెళ్లే రైల్వే ట్రాక్ (నాలుగో నంబర్ ప్లాట్‌ఫాం)పై 45–50 సంవత్సరాల మధ్య ఉన్న వ్యక్తి మృతి చెంది ఉన్న విషయాన్ని కీ మెన్ గుర్తించి స్టేషన్ మాస్టర్ ద్వారా సమాచారం అందించారు. రైలు ఢీకొని మృతి చెంది ఉంటాడని తెలిపారు. మృతదేహంపై తెలుపురంగు పంచి, నీలరంగు ఫుల్ హ్యాండ్స్ షర్ట్ ఉన్నాయని, వివరాలు తెలిసిన వారు దువ్వాడ ఔట్‌పోస్ట్‌లో సంప్రదించాలని ఆయన తెలిపారు. వివరాలకు 76739 06010 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.


గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

మొక్కలు నాటిన పర్యావరణ ప్రేమికుడు

అక్కిరెడ్డిపాలెం: మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని షీలానగర్ పోలీస్ అవుట్ పోస్టు వద్ద పర్యావరణ ప్రేమికుడైన విశ్రాంత ఉపాధ్యాయుడు భూషణం మాస్టారు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. వేప, బాదం, నేరేడు, అశోక, కాదంబ వంటి మొక్కలు నాటి వాటిని పరిరక్షించడం, మొక్కల వల్ల పర్యావరణంకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కొత్తపాలెం ఉపాధ్యాయుడు కె.వి.సూర్యం, అవుట్ పోస్టు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న భూషణం మాస్టారు

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్ 33/11 కేవీ పరిధిలో విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల చేపట్టనున్న దృష్ట్యా శుక్రవారం పలు ప్రాంతాలకు విద్యుత్‌లో అంతరాయం ఉంటుందని జోన్ – 2 ఈఈ బి.కె.నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హరిజనజగ్గయ్యపాలెం, వెంకటేశ్వరకాలనీ, షీలానగర్, గవరజగ్గయ్యపాలెం, కిమ్స్ హాస్పటల్, కుమ్మీ లేఅవుట్, పోర్టు రోడ్డు, ఎస్టీబీఎల్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

భక్తి శ్రద్ధలతో కృతజ్ఞతార్పణల పండగ

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు రాంనగర్ యునైటెడ్ ఇమాన్యుయల్ చర్చిలో బుధవారం కృతజ్ఞతార్పణల పండగను ఘనంగా నిర్వహించారు. జాకబ్ ఏ.ఎస్. కుమార్ వాక్యోప దేశం చేశారు. పి.వి.స్వర్ణలత భాస్కరరావు , జి.ఎ ఫ్.లివింగ్ స్టన్, యస్.రోజ్,ఎవిలిన్ రాయ్, కె.లాబాన్ రాజు, ఎస్.డి. జేమ్స్ రాయ్ పాల్గొన్నారు.


ప్రార్థనల్లో పాల్గొన్న క్రీస్తు సహోదరులు